

శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించు
అన్నపూర్ణా స్టూడియోస్
పిల్లజమీందార్
దర్శకత్వం:
సింగీతం శ్రీనివాసరావు

తారాగణం

అక్కినేని నాగేశ్వరరావు, మోహన్ బాబు, ప్రభాకరరావు
జయసుధ, దీప, మొ॥వారు

సాంకేతిక నిపుణులు

కథ	ఎస్. కళ్యాణి,	మాటలు	జంధ్యాల
స్క్రీన్ ప్లే			ఎస్. శ్రీనివాసరావు
పాటలు			రాజశ్రీ, వి. కృష్ణ
సంగీతం			చక్రవర్తి
ప్లేబాక్	ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల, రమేష్, శైలజ		
కెమేరామేన్			సెల్వరాజ్ పి. ఎస్.
ఎడిటర్			కె. బాలు
సౌండు, రికార్డింగు			పి. కృష్ణంరాజు
డాన్సు			సలీమ్
స్టుడియో			అన్నపూర్ణస్టూడియోస్, హైదరాబాదు
లేబరేటరీ			ప్రసాద్ ఫిల్మ్ లేబరేటరీస్, మద్రాసు

పాటలు

పాట 1 రచన . రాజశ్రీ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

అతను: మొన్ననే మోతగా – ఓ పొగరుబోతు పిల్ల కొమ్ములొంచాను
నిన్ననే నీటుగా – ఓ గడుసుపిల్ల వయసు దోచుకున్నాను.
రోజుకొక్క మోజు మార్చు మొనగాణ్ణి –
రే రే రే రే రేపులరాముణ్ణి –

అతను: జిల్లయిపోవాలి కన్ను కొట్టానంటే –
పిల్లయిపోవాలి చెయ్యిపట్టానంటే
గురిచూసి కన్నెవయసు తడితేచాలు –
నేను గురుతుండిపోవాలి తొంబై ఏళ్ళు –

ఆమె : ఒంటరిగా దొరికానని ఏడిపిస్తావా– తుంటరిగా వెంటపడివగలడతావా
చేతులెత్తి మొక్కు–తాను పోనీచాలు –
నలుగురిలో చెయ్యొద్దు నవ్వులపాలు –

ఆమె : మొన్ననే గుట్టుగా – ఓ మంచివాడు పెళ్ళిచూపుకొచ్చాడు,
నిన్ననే నీటుగా – ఓ పూలరంగడొచ్చి నన్ను మెచ్చాడు.

అతడు: ఏడ్చాడు –

ఆమె రేపు జరుగుపెళ్ళికడ్డురావద్దు – రేరేరేరే రేపులరాముడు.

ఆమె : అందాల రాముడివని అనుకున్నాను.
దొంగరాముడని యిప్పుడు తెలుసుకున్నాను.
రేపులరాముడంటే రాకపోదును.
నేను యీరోజు నీపాలిట పడకపోదును.

అతను వచ్చాక నాకు లొంగిపోవలసిందే –
చచ్చినట్టు నాదారికి రావలసిందే –
కన్నెపిల్ల కంటబడితే వుండబట్టదు –
నాకైపు తీరకుంటే నాకు నిద్దరపట్టదు – ॥మొన్ననే॥

పాట 2 రచన : రాజశ్రీ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

అతను; గేరుమార్చు, స్పీడుపెంచు – చకచకచకచక
చక చక చక చక పోనీ పోనీ కారు ॥గేరు॥

ఆమె : గేరుమార్చా స్పీడుపెంచా – చకచకచకచక
చక చక చక చక పరుగెడుతోంది కారు ॥గేరు॥

అతను: చుక్కలాటి చక్కనమ్మ కారెక్కింది – తిక్కరేగి
ఆకారు చెట్టెక్కింది –

ఆమె : డొక్కుకారు ఎక్కడం నాదే తప్పు – నీ
మాట నమ్మిరావడం అసలే తప్పు –

అతను: చూడకుండా తోలావు ముందూ వెనక

ఆమె నా చూపు చెదిరిపోయింది నిన్ను చూశాక –

అతను: ఎక్కుకారు.....వెయ్యిడోరు.....చక చక.....

ఆమె : చుప్పనాతికారుకేవిమొచ్చిందో –చెప్పకుండ ఆగింది ఏమయ్యిందో–

అతను: ఆకతాయికుర్రదాని అల్లరిచూసి–ఉలుకొచ్చిందో లేక వుడుకెత్తిందో–

ఆమె ఊకదంపు మాటలకు బండికదలదు –

అతను: దిగిచూస్తేగాని దాని కిటుకుతెలియదు.

ఆమె : తొయ్యికారు –

అతను: ముయ్యినోరు ॥గేరు॥

పాట 3 రచన : రాజశ్రీ

పాడినవారు ;యస్. జానకి, యస్. పి బాలసుబ్రహ్మణ్యం,
కోరస్–

ఆమె ; శంభోశంకర మహదేవా– రంభను నాలో చూస్తావా..?
రంగులలోన నావొంగలలోన ఉయ్యాలూగి తేలిపోలేవా శివశివ

అతను శంభోశంకర మహదేవా – రంభవు నువ్వనుకున్నావా..
ఇంద్రుడనేనే మహేంద్రుడనేనే నాచేంత మోజుతీర్చుకోవా శివశివ

పల్లవి శంభోశంకర మహదేవా– రంభకులేదు నీచొరవ–

అతను: రెపరెపలాడే పరువంలోనే– ఉన్నది ఓచిన్నదీ–

ఆమె : ఆశలు రేగే రాతిరివేళ- చాటుగ రమ్మన్నదీ-
అతను కురిసే జడివానలో గుసగుసలాడాలనీ-
ఆమె ; కులికే పొదరిళ్ళలో కోరిక తీరాలనీ-
అతను ఈ సందడి ఇక రాదన్నదీ.
ఆమె : వయసు సొగసు నీదన్నదీ ॥శివశివ॥
శంభో శంకర మహాదేవా- రంభకులేదు నీ చొరవ
రంగులలోన నీ పొంగులలోన- ఉయ్యాలలూగి తేలిపోలనీవా ॥శివ॥
ఆమె : చీకటిలోన చిందులు వేసి- విందుగ నేనాడనా-
అతను: వేకువదాకా వేడుకచేసి- తోడుగనే పాడనా-
ఆమె : అల్లరి కేరింతలో అల్లుకు పోతానులే-
అతను: కమ్మని కవ్వింతలో కరిగి పోతానులే-
ఆమె : నీ స్నేహము ఇక నాలోకము.
అతను: కనీ విని ఎరుగని ఒకమైకము ॥శివశివ॥ ॥శంభో॥

పాట 4 రచన రాజశ్రీ

పాడినవారు : యస్. పి, శైలజ. యస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

పల్లవి: అందాలొలికే నందకిశోరుడు - బృందావనిలో వెలిశాడు.
రాధకోసమా.... రాసలీల కోసమా.. ?
చరణం: వేయిరూపాల రేపల్లె గోపాలుడు
వేణునాదాల సంగీత భూపాలుడు - మంచికి గొడుగును పట్టీ
వందనపై పగబట్టి - మాయపూతకీ మదము అణిచివేశాడు
మధుర బురుజుపై ధ్వజమెత్తసాగేడు. - కోటకోసమా....
కంసుడి వేటకోసమా... ? ॥అందాల॥
చరణం: చవితి చంద్రుణ్ణి చూశాడు పొరపాటున
లేని అపవాదు మోశాడు గ్రహపాటున
కొండాకోనా మించీ - అడవుల్లో గాలించీ....
వెలుగు రాజుని ఎదిరించి పోరేడు
వెలుగు వెదజల్లు మణి తిరిగి తెచ్చాడు.
ప్రేమకోసమా.... సత్యభామకోసమా.... ॥అందాల॥

పాట 5 రచన : రాజశ్రీ

పాడినవారు : పి. సుశీల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అతను: అఁ.... అఁ అఁ వయసేమో 60, మనసేమో 20
వగరుందిపొగరుందినాలో నర్సమ్మకాసుకో-సరసమే చూసుకో.

ఆమె : అఁ.... అఁ అఁ.... అరవైలో అడుగుబెట్టి ఇరవైలా పట్టుబడ్డ -
ఆడేవు పాడేవు తాతా - ఏమిటీ కోరిక, అల్లరి చాలిక -

అతను: మనవరాలికీ తాతకు వరసుందీ - మనసుంటే మజాలకు దారుందీ
ఊరించేనీఅందంచూస్తేచాలు-అబ్రహ్మకైనపుడుతుందిరిమ్మతెగులు.

ఆమె : ముసలాడికిరేగిందిముద్దుముచ్చట-ఇదికనలేదువినలేదు నేనుఎచ్చట.
నీ మనవడిపైనా కెప్పుడో మనసయ్యింది -
మా ఇద్దరికీ ఏనాడో జతకుదిరిందిి.
కళ్ళల్లో తీరని పదునుంది - గుండెల్లో తాని వలపుంది -
నీకోసం పడుచువాణ్ణి అయిపోతాను -
నీ పరువానికి పగ్గమేసి నిలబెడతాను -

ఆమె : మనసులేని పిల్లతో మనువుదండగ -
మనసుపడి వస్తే నే కనులపండుగ -
నా దోరవలపు దాచాను అందగాడికి -
అది యివ్వలేను ఎవ్వరికీ యీ జన్మకి ॥అఁ అఁ అఁ ॥

పాట :6 రచన వడ్డేపల్లి కృష్ణ

పాడినవారు: పి. సుశీల, యస్.పి శైలజ,యస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

ఆమె నీచూపులోనా- విరజాజివానా-
ఆవాన లోనా నేను తడిసేనా హాయిగా-

అతను: నీ నవ్వులోనా- రతనాలా వానా
ఆ వానలోనా- మేను మరిచేనా తీయగా-

ఆమె : ఆ వెన్నెలేమో- పరదాలువేసే-

అతను నీవెన్నెలేమో సరదాలు చేసే-

అమె : వయసేమో పొంగింది-

అతను వలపేమో రేగింది-

ఆమె : కనీవిని ఎరుగని తలపులు చిగురించే ॥నీ చూపు॥

అతను నీ నవ్వులోనా- వడగళ్ల వానా -

ఆ వానలోనా- నేను మునిగేనా తెలనా..

ఆమె : చిరుగాలిలోనా- చిగురాకులాగే

అతను చెలి కులుకులోనా- పరువాలు వూగే-

ఆమె : యీ పాలరేయీ- మురిపించె నన్ను-

అతను: మురిపాలలోన యిరికించె నన్ను-

ఆమె : గిలిగింత కలిగించే-

అతను మనసు పులకించే-

ఆమె జాబిల్లి కవ్వించే-

అతను: నిలువెల్ల దహించే-

అమె : చెరగని తరగని వలపులు కురిపించే- ॥నీ చూపు॥

పాట; 7 రచన రాజశ్రీ

పాడినవారు: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, మాదవపెద్ది రమేష్

పల్లవి: నాపేరు బాలరాజు - మూడింది మీకు రోజు -

మీఎత్తులకు మీ జిత్తులకు ఇదే చివరిరోజు-

వదిలిస్తా మీ బూజు ॥నాపేరు॥

చరణం:తేరగ బాగా కలిసొచ్చిందని తెగతిని బలిశారు.

అన్నం పెట్టినయింటిలోనే కన్నంవేశారు.

కలిమికిచేరిన కప్పలూ- గోతులు తీసే నక్కలూ

మీ నాటకాలు చాలు- మీ బూటకాలు చాలు

మారు స్వామి జాతకం-

ఆడిస్తా శివతాండవం- శివతాండవం ॥నాపేరు॥

చరణం:నమ్మిన నాకే చివరకు నువ్వు నామం పెడతావా

దగ్గర వాళ్ళని చేరదీస్తే దగాలు చేస్తావా..?

తేనెలు పూసిన కత్తులు - చేనేమేసే కంచెలూ-

మీ పొగరు అణచివేస్తా - నే తగిన శాస్తి చేస్తా-

వేయిస్తా కోలాటం - నేర్పిస్తా గుణపాఠం- గుణపాఠం ॥నాపేరు॥

శ్రీమతి అక్కినేని అన్నపూర్ణ సమర్పించు

అన్నపూర్ణా స్టూడియోస్

పిల్ల జమీందార్

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: సింగీతం శ్రీనివాసరావు

నిర్మాతలు: వెంకట్ అక్కినేని,
నాగార్జున అక్కినేని

సంగీతం: చక్రవర్తి

